www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily
శుక్రవారం 11, ఏప్రిల్ 2025
సంపుటి : 15
సంచిక : 169
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్






# యంగ్ ఇండియా నా బ్రాండ్

- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్

వివరాలు 2లో..

ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు.





## తెలంగాణ పర్యాటక విధానం భేష్

**ఆతిథ్యరంగానికి పెరుగుతున్న ఆదరణ**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.



మిగతా 2లో

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.... కక్షసాధింపులు

**నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కేటీఆర్**

ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు.



మిగతా 2లో



## ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ

ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

మిగతా 2లో

# కంచగచ్చిబౌలి భూములను పరిశీలించి కేంద్ర కమిటీ

**ప్రభుత్వ అధికారులతో సాధికారిక కమిటీ భేటీ నివేదిక సమర్పించిన ప్రభుత్వం**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.



## చెట్లను నరికివేస్తే చర్యలేవీ

మిగతా 2లో

జింకలు చనిపోయినా పట్టించుకోరా
కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం
మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి

# తెలంగాణ పర్యాటక విధానం భేష్

## ఆతిథ్యరంగానికి పెరుగుతున్న ఆదరణ



**ముంబై, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిథ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్‌లో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్స్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణ ఆతిథ్య రంగంలో పెట్టు-బడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పీపీపీ విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టు-బడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటు న్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజాన్ని అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టు-బడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు .

# కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....కక్షసాధింపులు

## నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ

## ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు.

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి.

# యంగ్ ఇండియా నా బ్రాండ్







## సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

## విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు





పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమిని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని



తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ-పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి సామాన్యులకి న్యాయం చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తూ వారి రుణాలను 1650 కోట్ల రూపాయలు మాఫీ చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని పేద ప్రజలపై పెట్రోలు గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని సిపిఎం పార్టీ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి ఎండి బషీర్ అహ్మద్ దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెచ్ నగర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బషీర్అహ్మద్ మాట్లాడుతూనరేంద్ర మోడీ గద్దెనెక్కి అప్పటినుండి పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఇబ్బడి ముప్పడిగా పెంచుతూ పేదల నడ్డి విడవడమే ధ్యేయంగా పనిచేస్తున్నాడు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి



పేదలపై భారాలు మోపుతూ ప్రశ్నించిన వారిపై పాషవికంగా దాడులు చేస్తూ ప్రజలను దోపిడీ చేయడం దారుణంగా ఉందని అన్నారు ప్రజల సంక్షేమం పట్ల బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తూ ఇట్లాంటి నిర్ణయాలు తీసుకుంటూ వారిపై నిరంతరం భారం మోపుతూ సంపన్న వర్గాలైనటువంటి వ్యాపారులకు వారికి 1650 కోట్ల రూపాయలు దోచిపెట్టడానికి మోడీ గారి ప్రభుత్వం పని చేస్తున్నట్టుగా అర్థమవుతుంది ఈ సమయంలో ప్రజా తిరుగుబాటు రావాలి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ధరలు తగ్గించే వరకు పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి మెడల్వంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం కాశీబుగ్గ ఏరియా నాయకులు. దార రమాదేవి, కోడూరు రజిత షాహినాష్, చెత్త బి, బూర ఉమా, గొల్లపల్లి లక్ష్మీ, సరోజన, భాగ్యమా, విజయ, హైమ, కొంతం సునీత, దామిరశెట్టి లక్ష్మి, వంగరి రాము, లింగం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఐజెయు యూనియన్ సంబురాలు




**వరంగల్, అక్షిత బ్యూరో**

వరంగల్ జిల్లా ఐ జె యు నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఐ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు జర్నలిస్ట్ లు నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ, నూతన కమిటీ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు కుర్న వెంకటేశ్వర్లు, జన్ను స్వామి, జాయింట్ సెక్రటరీ బొమ్మగాని అశోక్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు బాబర్, హుస్సేన్ పాషా, అక్రం సీనియర్ నాయకులు సంగోజు రవి, పిన్నా శివకుమార్, బుదారపు శ్రీను, బొడ్ల రవీందర్ నాద్, విజయ్ రాజ్,నయింపాషా,పెరుమాండ్ల మధుసూదన్,కందుల శ్రీధర్,దివ్వెల పూర్ణ చందర్, ,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల రక్షణకు పటిష్ట చర్యలు.

**సాదు వాస్వాని స్కూల్ బస్సుల డ్రైవర్లకు అల్వాల్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం..**





**అక్షిత న్యూస్ / పేట్ బషీరాబాద్ :**

అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ నాగరాజు కొంపల్లిలోని సాదు వాస్వాని ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు డ్రైవర్లు, హెల్పర్లు, ఇతర సిబ్బందితో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఏం చేయకూడదో వివరించారు. డ్రైవర్లు మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా మానుకోవాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకూడదని, రాంగ్ సైడ్ ప్రయాణించడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారం కలుగుతుందని హెచ్చరించారు. అలాగే, స్కూల్ బస్సుల ముందు భాగంలో డౌన్ వ్యూ మిర్రర్, ఫైర్ డిటెక్టివ్ అలారం సిస్టమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవర్ల అర్హతల విషయంలో, కనీసం 5 సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలని, వారి వయస్సు 60 సంవత్సరాలను మించరాదు అని స్పష్టం చేశారు. గతంలో ఇచ్చిన సూచనల మేరకు, స్కూల్ వారు ప్రతి బస్సులో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశరు, ఒకటి బస్సు లోపల, మరొకటి బస్సు ముందు భాగంలో ఏర్పాటు చేయడం జరిగింది. భద్రతే మొదట ప్రాధాన్యం అనే ఉద్దేశంతో, అన్ని స్కూళ్లు, కాలేజీలూ తమ బస్సుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓ నాగరాజు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ సిబ్బంది చేపడుతున్న ఈ చర్యల ద్వారా పిల్లల రవాణాలో మరింత భద్రతను కల్పించడానికి అడుగులు పడినట్లు అని , అలాగే ఈ అవగాహన కార్యక్రమాలు అన్ని విద్యాసంస్థల్లో విస్తరించాలన్నది విద్యార్థుల తల్లితండ్రుల అభిలాష..

## వడగండ్ల వాన కు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి...

**నంగునూర్ అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ నిన్న రాత్రి నంగునూరు మండలంలోని రాజగోపాల్ పేట, పాలమాకుల, నర్మేట మైసం పల్లీ చుట్టుపక్కల గ్రామాలలో కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంట, మామిడి తోటలు చాలా దెబ్బ తిన్నాయని రాళ్లు పడడంతో వడ్లు చాలా రాలిపోయాయని అగ్రికల్చర్ ఆఫీసర్ వెంటనే రైతులను గుర్తించి రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారికి వెంటనే నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబీసీ జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కోశాధికారి సయ్యద్ రమేష్ నాయకులు రమేష్ నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్లకు కొత్తగా ఆన్లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం ఏర్పాట్లు..

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ నేరుగా పర్యవేక్షించారు...

### ప్రయోగత్మాకంగా కత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు

### ప్రతి సబ్ రిజిస్ట్రార్ 48 స్లాట్లను పూర్తి చేసేలా కార్యరూపణ

### రోజుకి 144 రిజిస్ట్రేషన్లు

### ఇకపై 15 నిమిషాలలోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి



**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

భూ రిజిస్ట్రేషన్ల వ్యవస్థకు మరింత పారదర్శకతను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కొన్ని కీలక చర్యలు చేపట్టింది. ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంచేలా నేటి నుంచి సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం ప్రారంభఎైంది. దీని అనుసంధానంగా కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని సేవలను మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పొట్రూ నేరుగా పర్యవేక్షించారు.

**ముగ్గురు సబ్ రిజిస్ట్రార్ లతో కొత్త శకానికి తెర**

ఇప్పటి వరకు ఒకే ఒక్క సబ్ రిజిస్ట్రార్ ఆధీనంలో నడుస్తున్న ఈ కార్యాలయం ఒత్తిడిని ఎదుర్కొంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేది. ప్రస్తుతం తీసుకున్న చర్యలతో మూడు సబ్ రిజిస్ట్రార్లను నియమించి, వారివారి పరిధిలో సేవలను విస్తరించారు. ప్రతిరోజూ ఒక్కో సబ్ రిజిస్ట్రార్‌కు 48 స్లాట్ బుకింగ్‌లు ం అంటే మొత్తం 144 రిజిస్ట్రేషన్‌లు. అదనంగా ఒక్కో అధికారికి 5 స్పాట్ రిజిస్ట్రేషన్లకు అవకాశం. మొత్తానికి రోజుకు 159 రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ఒకేచోట రోజుకు 150కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగితే ఇది పెద్ద పరిష్కారమే. మౌలిక సదుపాయాలు మెరుగుపడితే, ప్రజలకు మరింత సులభప్రాయంగా సేవ.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వారికి అనుకూలమైన తేదీ / సమయాన్ని %తీవస్త్రఅర్‌తీఫ్‌అశీఫ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీఙ.అఅ% వెబ్ సైట్ లో ఎంపిక చేసుకుని రిజిస్ట్రేషన్లకు వచ్చే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు.

“ఇకపై 15 నిమిషాల్లోపే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి! ఇప్పటివరకు భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అనేది సాధారణ పౌరుడికి ఓ పెద్ద తలనొప్పిగా మారేది . అపాయింట్మెంట్ తీసుకోవడం, రిజిస్ట్రార్ కార్యాలయంలో గంటల తరబడి క్యూలో నిలబడటం, ఒక డెస్క్ నుండి ఇంకో డెస్క్ చుట్టూ తిరగడం ఇవన్నీ అనుభవించిన వారికి, తాజాగా అధికారులు ప్రకటించిన “15 నిమిషాల్లోపే రిజిస్ట్రేషన్ పూర్తి” అనే మాట నిజంగా ఆశాజనకంగా అనిపిస్తోంది.

**నూతన విధానం – వేగవంతమైన సేవలు**

స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో, మొత్తం వ్యవస్థను గట్టి సమయ నియంత్రణలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది . సాఫ్ట్‌వేర్ ఆధారిత రిజిస్ట్రేషన్ మాడ్యూల్, డిజిటల్ సంతకాలు, క్యూ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ వంటి అంశాలతో ఈ వేగవంతమైన విధానం అమలులోకి వచ్చింది.ఇప్పటి వరకు ఒక ఒప్పందం రిజిస్టర్ కావడానికి 1%–%2 గంటల సమయం పడుతుండేది. కానీ ఇప్పుడు ప్రతి స్లాట్‌కు ఖచ్చితంగా 15 నిమిషాల సమయం కేటాయించడం ద్వారా రోజుకు ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు చేయడం సాధ్యమవుతోంది.

**ప్రజల స్పందన**

కొంతమంది ప్రజలు ఈ కొత్త విధానాన్ని స్వాగతిస్తున్నా, తక్షణంగా సహాయం కోసం హెల్ప్‌డెస్క్‌లు, మద్దతు కేంద్రాల ఏర్పాటూ అవసరమవుతోంది. కానీ మొట్టమొదటిసారిగా ప్రభుత్వం తీసుకున్న ఈ వేగవంతమైన చర్య పౌర సేవల్లో కొత్త ఒరవడికి నాంది పలికిందనే చెప్పాలి.‘15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్’ మాటలు కాదు %–% మార్పు చూపించే ప్రణాళిక అయితే, దాని అమలే భవిష్యత్తులో ప్రభుత్వ సేవలపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుంది.

**కాలక్రమంలో డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్ పడుతుందా ?**


ఇన్నాళ్లు భూ వివాదాలకు కారణమైన డబుల్ రిజిస్ట్రేషన్ల సమస్యను ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు తరుణంలో రెండు రోజుల క్రింద రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, “భూ రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ను సవరించి, కొత్తగా సెక్షన్ 22–బి తీసుకురావాలని భావిస్తున్నాం” అని తెలిపారు. ఈ కొత్త సెక్షన్‌తో భూముల డేటా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండేలా చూస్తామని, ఒకే భూమిపై రెండోసారి రిజిస్ట్రేషన్ చేయకుండా అడ్డుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చేసేముందు భూ వివరాలను డిజిటల్ భూమి పటాలతో సమన్వయం చేయడం ద్వారా భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

**శాశ్వత భవనం కావాలన్న ప్రజల గళం**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి శాశ్వత సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎప్పుడు వస్తుందన్న ప్రశ్న చాలా కాలంగా వేస్తున్నారు. ఈ అంశంపై ఆర్డీఓ స్పందిస్తూ, “సర్వే నంబర్ 342లో రెండు ఎకరాల భూమిని కేటాయించాం” అని తెలిపారు. భూమి కేటాయింపు తర్వాత తాత్కాలిక భవనంలోనే సేవలు కొనసాగిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. దీనిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. కొన్ని వర్గాలు ప్రైవేట్ భవనాల్లో ఇంత పెద్ద ప్రభుత్వ కార్యాలయాన్ని కొనసాగించడం సబబుకాదని విమర్శిస్తున్నాయి. శాశ్వత భవనం వస్తే %–% ఈ మార్పులు మరింత ప్రాభవవంతంగా మారతాయని ఆశిస్తున్నారు.

**తహసీల్దార్ కార్యాలయం పనితీరుపై కలెక్టర్ తోసిపుచ్చే స్పందన**

ఇక మరో కీలక అంశం కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం పనితీరుపై వచ్చిన ఆరోపణలు. ప్రజల పనిని ఆలస్యం చేస్తోంది, ఫైళ్లను ముందుకు నెట్టి పనిచేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి , ఈ విషయం గురించి మీడియా అడిగినపుడు, మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పొట్రూ స్పందిస్తూ, “త్వరలో రెగ్యులర్ తహసీల్దార్ నియామకం పై నిర్ణయం తీసుకుంటాం” అంటూ సరదాగా విషయం పక్కన పెట్టారు. అయితే ఇది అధికారులపై చర్యలు తీసుకోవాలన్న ప్రజల డిమాండుకు సమాధానం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది...



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# భవిష్యత్ పోరాటానికి సన్నద్ధంగా

**అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న లక్నోలో ఏర్పడింది. అప్పటికే వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న రైతు సంఘాల నాయకులందరూ దానికి హాజరయ్యారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్ట్ పార్టీలకు చెందిన రైతు నాయకులు అందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మూడు కర్తవ్యాలు రూపొందించారు. 1. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం, 2. జమిందారీ విధానం రద్దు కోసం పోరాటం, 3. ఆర్థిక, సాంఘిక దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం. స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షుడిగా, ఎన్.జి.రంగా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎ.ఐ.కె.ఎస్ పతాకంగా ఎర్రజెండాను ఎంపిక చేసుకున్నారు.**




ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో దేశం నలుమూలలా రైతాంగం పెద్ద ఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నది. అప్పటివరకు పట్టణాలకు, విద్యావంతులకు పరిమితమైన స్వాతంత్ర్య ఉద్యమం గ్రామీణ ప్రాంతాలలో విస్తరించి సకల ప్రజా ఉద్యమంగా మారింది. మరోవైపు జమీందారుల, వారి తాబేదారుల నిరంకుశాలకు, ఆర్థిక, సాంఘిక దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. కేరళలో పున్నప్ర-వాయలార్, బెంగాల్‌లో తెబాగా, మహారాష్ట్రలో వర్లి ఆదివాసి, అస్సాంలో సుర్మావాలీ, త్రిపురలో ఆదివాసి పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను అణచడానికి సాయుధ బలగాలను ప్రయోగించగా రైతాంగం చెదరకుండా, బెదరకుండా ప్రాణ త్యాగాలతో పోరాడి హక్కులను సాధించుకున్నారు. ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో ఆంధ్ర రాష్ట్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం నుండి తడ వరకు చారిత్రాత్మకమైన 'రైతు రక్షణ యాత్ర' జరిగింది. 1512 మైళ్ళు కాలినడకన గ్రామాలు పర్యటిస్తూ జమిందారులు, వారి తాబేదారుల దోపిడీలను దౌర్జన్యాలను వెలికి తీస్తూ రైతాంగాన్ని చైతన్య పరుస్తూ యాత్ర సాగింది. యాత్ర ముగింపుగా దళం సేకరించిన వివరాలతో, మహాజర్లతో మద్రాసు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. అనంతరం 'ఎస్టేట్ ల్యాండ్ యాక్ట్ చట్టం' వచ్చింది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాపితంగా జమిందారుల దౌర్జన్యాలకు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు విజృంభించాయి. మునగాల, చల్లపల్లి, మందస పోరాటాలలో ఎందరో రైతులు, మహిళల ప్రాణ బలిదానం జరిగింది. అంతిమంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటాల ఫలితం స్వాతంత్ర్యం అనంతరం జమిందారీ విధానం రద్దుకు దారితీసింది. ఈనాముల రద్దు చట్టం, కౌలుదారీ చట్టాలు, భూసంస్కరణల చట్టాలు వచ్చాయి. స్వాతంత్ర్యానంతరం అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం, పంటల మద్దతు ధరల చట్టం కోసం, ఆహార భద్రత చట్టం కోసం పోరాటాలు సాగాయి. రైతుల వద్ద పంటలు సేకరించే మార్కెట్ల చట్టాలు వచ్చాయి. పంజాబ్‌లో భాక్రానంగల్ ప్రాజెక్టు కోసం, ఆంధ్రాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం, రాయలసీమ కరువు సమస్యల పైన పలు పోరాటాలు సాగాయి. బంజరు భూముల ఉద్యమాలు జరిగాయి. ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు సాగాయి. ఈ కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు వారి వారి స్వతంత్ర సంఘాలు స్థాపించుకున్నాయి. ఎ.ఐ.కె.ఎస్ తన ప్రస్థానాన్ని ముందుకు కొనసాగించింది. 1991 దశకంలో వచ్చిన సరళీకరణ విధానాలు వ్యవసాయ రంగాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎ.ఐ.కె.ఎస్ ఒంటరిగా సరళీకరణ విధానాలను, డంకెల్ డ్రాఫ్ట్‌ను ప్రతిఘటించింది. సరళీకరణ విధానాలు ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల ఆత్మహత్యలు ప్రారంభమైనాయి. పాలక వర్గాలు రైతుల ఆత్మహత్యలను వక్రీకరించే ప్రయత్నం చేయగా, కిడ్నీలు అమ్ముకుంటున్న రైతుల దుస్థితిని ఎ.పి రైతు సంఘం వెలికి తీసింది. జస్టిస్ పి.ఎ. చౌదరి నాయకత్వాన ఏర్పడిన కమిషన్ అనేక విషయాలను బహిర్గతం చేయడంతో తప్పని స్థితిలో ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను గుర్తించిరది. క్రమంగా అన్ని సంఘాలు వివిధ రూపాలలో పోరాటాలు ప్రారంభించాయి. అనంతరం డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ ఏర్పరిచింది. స్వామినాథన్ కమిషన్ కూలంకుషంగా పరిశీలించి నేటి వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు సూచించారు. అందులో ప్రధానమైనది సి2 ప్లస్ 50 పంటల మద్దతు ధరల పథకం, పాలక పార్టీలు అమలుకు పూనుకోలేదు. 2013 భూసేకరణ పునరావాస చట్టం వచ్చింది. అఖిల భారత కిసాన్ సభ సి2 ప్లస్ 50 చట్టం కోసం, రుణ విముక్తి కోసం అనేక రైతు సంఘాలను కలుపుకొని ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పరిచింది. ఆ కమిటీలో 240 సంఘాలు చేరాయి. సి2 ప్లస్ 50 అమలు కోసం, రైతు రుణ విమోచన చట్టం కోసం పోరాటం ప్రారంభించాయి. సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానానికి భిన్నంగా వ్యవహరించింది. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీల హస్తగతం చేయడానికిగాను అప్రజాస్వామికంగా మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చింది. మూడు వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020 నవంబరు 26న 'చలో ఢిల్లీ'కి పిలుపు ఇవ్వగా రైతాంగం పెద్ద ఎత్తున కదిలింది. ఎ.ఐ.కె.ఎస్ చొరవతో మొత్తం 540 సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎమ్)గా ఏర్పడ్డాయి. పదమూడు మాసాల అనంతరం గత్యంతరం లేని స్థితిలో బి.జె.పి ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఢిల్లీ పరిసరాలలో జరిగే ఉద్యమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు అన్ని జిల్లాలకు విస్తరించడంలోను ఉద్యమానికి కార్మికవర్గం ఇతర ప్రజాతంత్ర ఉద్యమాల మద్దతు కూడగట్టడంలో ఎ.ఐ.కె.ఎస్ ప్రధాన పాత్ర వహించింది. ఉద్యమ విరమణ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. ఆ హామీని అమలుపరచకుండా రైతాంగాన్ని మోసగించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలన్నిటిలో అదాని, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. నేడు ఆ హామీకి భిన్నంగా మరలా మూడు చట్టాలను రూపొందించింది. రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉన్న సహకార వ్యవస్థను కేంద్రం అధీనంలోకి తీసుకుంది. సహకార పరపతి సంఘాలను పాడి సహకార సంఘాలను మత్స్య సహకార సంఘాలను ఏకం చేసి, వాటిని కార్పొరేట్ అనుకూల సంపన్న వర్గాలకు అప్పజెప్పే విధంగా చట్టాలు మార్పు చేసింది. ఇప్పుడున్న మార్కెట్ చట్టాలను నిర్వీర్యం చేస్తూ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా 12 సవరణలు చేసింది. మద్దతు ధరలు, మార్కెట్లలో ప్రభుత్వ సంస్థల జోక్యం లేకుండా చేసింది. బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధికి సున్నా చుట్టింది. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పేరుతో 11 కోట్ల రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల అజమాయిషీలోకి నెట్టే చట్టాన్ని రూపొందించింది. ఈ చట్టాలు అమలులోకి వస్తే రైతులు నిర్వహించుకుంటున్న సహకార, పాడి సంఘాలు, మార్కెట్ కమిటీలు రైతుల చేతులలో ఉండవు. ఇప్పుడు అమలులో ఉన్న మార్కెటింగ్ శాఖ గోడౌన్లు, సిడబ్ల్యుసి గోడౌన్లు, ఎఫ్‌సిఐ గోడౌన్లు కార్పొరేట్ కంపెనీల వశం అవుతాయి. ఇవి గతంలో రద్దు చేసిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకన్నా ప్రమాదకరమైనవిగా ఎ.ఐ.కె.ఎస్, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ధారించాయి.

## అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం నిర్దేశించిన చార్జికంటే అధిక చార్జీలు వసూలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ- జిల్లా మేనేజర్ దుర్గారావు మీ-సేవ కేంద్రాల నిర్వహకులను హెచ్చరించారు. గురువారం ఆయన నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి నల్గొండ పట్టణంలోని సుమారు 15 మీ-సేవ కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతము రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తుల డేటా ఎంట్రీ, వాటికి మీ-సేవ నిర్వాహకులు తీసుకుంటున్న ఫీజులు తదితర అంశాలను పరిశీలించి ఎవరు అధిక ఫీజులు వసూలు చేయడం లేదని, అక్రమాలకు పాల్పడటం లేదని నిర్ధారించుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ మీ- సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే చార్జీలు తీసుకోవాలని అలా కాదని ఎక్కువ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల డేటాతో పాటు, భవిష్యత్తులో వచ్చే వాటిని కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని కోరారు.




# చివరి గింజ వరకు కొంటాం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జోగిపేటలో యాసంగి పంట వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

చివరి గింజ వరకూ వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వైద్య ఆరోగ్య,కుటుంబ, సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగి పంట వరి కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. వరి ధాన్యం కొనుగోలు యాసంగి (రబీ) 2024-25 కనీస మద్దతు రూపాయిలు 2320 తో పాటు సన్న రకం ధాన్యం పండించే రైతులకు తెలంగాణ ప్రభుత్వం 500/- రూపాయిలు అదనపుగా చెల్లిస్తున్నదన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రస్తుత సీజన్ లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి ధాన్యం పంట పండించే అవకాశం ఉందని ,ఇందులో దొడ్డు రకం దాన్యం 28,013 ఎకరాలలో మరియు సన్న రకం ధాన్యం 7654 ఎకరాలలో పండించే అవకాశం ఉంటుందని సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా 2.07. 456 మెట్రిక్ టన్నులు (దోడ్డు ధాన్యం:1,93,677 మెట్రిక్ టన్నులు, సన్న దాన్యం: 13,779 మెట్రిక్ టన్నులు).గా 1,52,000 %ఙ౦% దొడ్డు ధాన్యం మరియు 2,000 %ఙ౦% సన్న దాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయవచ్చు అని అంచనా వేశారు. ప్రస్తుత సీజన్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రలు 218 ఉండగా అందులో ఇందిరా కాంతి పథకం 107.ప్రాథమిక సహకార సంఘాలు 88. జిల్లా సహకార సంఘాలు 21,గా ఉన్నాయన్నారు .గత వానాకాలం (ఖరిప్) 2024-25 సీజన్ లో ధాన్యము పండిచే రైతుల కనీస మద్దత్తు దర చెల్లించుటకు గాను జిల్లాలో ఇందిరా కాంతి పథకం ద్వార (88) కేంద్రాలను, ప్రాదమిక సహకార సంఘాల ద్వార (126), రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వార మొత్తము (215) కేంద్రాలను ఏర్పాటు చేసి 15,94,910,80 క్వింటాల వరి ధాన్యము ప్రభుత్వ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో 29,628 రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి దాదాపు రూ.307 కోట్ల 02 లక్షల రూపాయిలు నేరుగా రైతుల ఖాతాలలో జమచేయడం జరిగినదన్నారు. అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వానాకాలం 2024-25 సీజన్ నుండి రైతులు పండించిన సన్న ధాన్యంనకు క్వింటల కు 500 రూపాయిలు బోనస్ ఇవ్వడం జరిగినదనీ మన జిల్లాలో ఇప్పటివరకు 29,408 క్వింటల సన్న ధాన్యం సేకరించి 447 రైతుల ఖాతాలలో దాదాపు రూ.1 కోటి 47 లక్షల రూపాయిలు బోనస్ ధాన్యం డబ్బులు జమచేయడం జరిగినదనీ తెలిపారు. రబీ లో 2023-24 లో 104 39 వేల మెచ్నిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబడిందనీ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అనేక మార్పులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ మాధురి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి ,సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి,సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, పి డి డిఆర్డిఎ జ్యోతి, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్యా , ఆర్డీవో పాండు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# విశ్వ క్రీడల్లో క్రికెట్..

## 128 ఏళ్ల తర్వాత ఒలింపిక్స్ కు అనుమతి

## ఆరు జట్లు పాల్గొనే అవకాశం

## జట్ల ఎంపిక కోసం కసరత్తు ప్రారంభం

అక్షిత ప్రతినిధి :

లాస్ ఏంజిలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్న సంగతి తెలిసిందే. అయితే చివరి సారిగా 1900లో ఒలింపిక్స్ లో క్రికెట్ జరిగింది. మళ్లీ ఇప్పుడు ఇన్నాళ్లకు అంటే, దాదాపు 128 ఏళ్ల తర్వాత ప్రతిష్టాత్మక లాస్ ఏంజిలెస్ ఒలింపిక్స్ లో క్రికెట్‌కు చోటు లభించింది. తాజాగా ఈ ఒలింపిక్స్ లో క్రికెట్ కు సంబంధించిన మరో కొత్త విషయాన్ని అధికారికంగా ప్రకటించారు ఒలింపిక్స్ నిర్వాహకులు. ఈ లాస్ ఏంజెలిస్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను %ు%20 ఫార్మాట్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు నిర్వాహకులు. మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో 6 జట్లు చొప్పున పాల్గొననున్నాయి. ఒక్కో జట్టు నుంచి 15 మంది చొప్పున మొత్తం 90మంది క్రికెటర్లకు అనుమతినిస్తూ ఐఓసీ నిర్ణయం తీసుకుంది. టీ20 ర్యాంకింగ్స్ లో ఉన్న టాప్-6 జట్లే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. అయితే అమెరికా హెూస్ట్‌గా వ్యవహరిస్తోన్న నేపథ్యంలో వారికి మాత్రం నేరుగా ప్రవేశం దక్కే అవకాశం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. దీని బట్టి, మిగతా ఐదు స్థానాలకు మాత్రం ర్యాంకింగ్స్ లో జట్టు పోటీ పడాలి. ప్రస్తుతం పురుషుల టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ టాప్ 5లో ఉన్నాయి. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, భారత్, దక్షిణాఫ్రికా జట్లు ముందున్నాయి. కానీ 2028 ఒలింపిక్స్ ఇంకా నాలుగేళ్లు సమయం ఉంది కాబట్టి, ఈ ర్యాంకింగ్స్‌లో మార్పులు జరగొచ్చు.ఒలింపిక్స్‌లో భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్లు ఆడితే, అది క్రికెట్ అభిమానులకు అసలైన మజానిస్తోందన్న సంగతి తెలిసిందే. అయితే పాకిస్థాన్ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, వారు టాప్ - 5లో చోటు సంపాదించుకోవడం కోసం గట్టిగానే పోటీ పడాల్సిన అవసరం ఉంటుంది. కాగా, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్ లో గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. అయితే మనం పైన చెప్పుకున్న జట్ల ఎంపిక అనేది కేవలం అంచనా మాత్రమే. 2028 ఒలింపిక్స్ నిర్వహించే నాటికి %ు%20 ర్యాంకింగ్స్‌లో మార్పులు వస్తే జట్ల ఎంపికలో కూడా మళ్లీ మార్పులు రావచ్చు. కాబట్టి ఇవే ఫైనల్ అనేది స్పష్టం చేయలేము. దాదాపు 128 ఏళ్ల తర్వాత ఒలిపింక్స్‌లో మళ్లీ క్రికెట్‌ను నిర్వహించబోతున్నారు. 1900 ఒలింపిక్స్‌లో తొలిసారిగా క్రికెట్‌ను నిర్వహించారు. ఈ పోటీల్లో బ్రిటన్, ఫ్రాన్స్ రెండు జట్లు మాత్రమే పాల్గొన్నాయి. ఇందులో 158 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన బ్రిటన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, ఫ్రాన్స్ కాంస్యం అందుకుంది. ఆ తర్వాత కొన్ని అనివార్యకారణాలతో క్రికెట్‌ను ఒలింపిక్స్ పోటీల నుంచి తప్పించారు.









# సంజూ శాంసన్‌కు జరిమానా..

అక్షిత ప్రతినిధి :

పరాజయ భారంతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ పై బీసీసీఐ కొరఢా ఝుళిపించింది. బుధవారం గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను అతనికి రూ.24 లక్షల జరిమానా విధించింది. ఈ సీజన్ లో ఇలాంటి తప్పిదానికి పాల్పడటంతో రాయల్స్ కు ఇది రెండోసారి కావడం గమనార్హం. గతంలో రియాన్ పరాగ్ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను రాయల్స్ పై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. తాజాగా రెండోసారి కూడా ఇలాంటి పొరపాటు చేయడంతో ప్లేయింగ్ లెవన్ లోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ.6 లక్షల జరిమానా విధించింది. ఇంపాక్ట్ ప్లేయర్ కు కూడా ఇది వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. గుజరాత్ పై తమ ప్రణాళికలు ఫలించలేదని సంజూ పేర్కొన్నాడు. గుజరాత్ తో ఆరంభంలోనే తమ బౌలర్లు ప్రణాళికలకు తగినట్లుగా బౌలింగ్ చేశారని, ముఖ్యంగా గుజరాత్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను మంచి ప్లాన్ తో జోఫ్రా ఆర్చర్ ఔట్ చేసినట్లు సంజూ తెలిపాడు. ఆ తర్వాత బౌలర్లు ఎక్కువగా పరగులు సమర్పించుకోవడం, అనుకున్న దానికంటే 15-20 పరుగులు ఎక్కువగా ఇచ్చారని పేర్కొన్నాడు. అలాగే బ్యాటింగ్ లో కీలకదశలో వికెట్లు కోల్పోవడం కొంపముంచిందని తెలిపాడు. ముందుగా తనతో మంచి భాగస్వామ్యం నెలకొల్పిన పరాగ్ కీలకదశలో ఔటయ్యాడని, ఆ తర్వాత షిమ్రాన్ హిట్ మెయర్ బౌండరీలు బాదుతూ, టచ్ లో ఉన్నప్పుడు, అనవసరంగా తాను ఔటయినట్లు విచారం వ్యక్తం చేశాడు. ఇక ఈ సీజన్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే రాయల్స్ గెలుపొందింది. ఛేజింగ్ లో రెండుసార్లు విఫలమైంది. దీంతో ప్రస్తుతం రెండు విజయాలతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. మాజీ చాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ సత్తా చాటుతోంది. నాలుగో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేసును దక్కించుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ పై 58 పరుగులతో విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (82)తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో తుషార్ దేశ్ పాండే, మహీశా తీక్షణకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. షిమ్రాన్ హిట్ మెయర్ (52) అద్భుతమైన ఫిఫ్టీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. బౌలర్లలో ప్రసిధ్ కృష్ణకు మూడు వికెట్లు దక్కాయి.

# ఔషధాలపై సుంకాలు..

## ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!

## స్పష్టంచేసిన డొనాల్డ్ ట్రంప్

న్యూయార్క్, అక్షిత ప్రతినిధి :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది.2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది.

## రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ

రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడివున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి.మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్ఫన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## గోల్డ్ రివర్స్‌గేర్.. దిగివస్తున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. ఒకవైపు వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరమవుతుండటంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వెనక్కితీసుకుంటుండటంతో ఈక్విటీలతోపాటు అతి విలువైన లోహాలు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీంట్లోభాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో పదిగ్రాముల బంగారం ధర రూ.1,050 తగ్గింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.91,250కి దిగొచ్చింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే తగ్గి రూ.89,750కి దిగొచ్చింది. పసిడితోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి. కిలో వెండి రూ.500 తగ్గి రూ.93,200కి దిగొచ్చింది. కానీ, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 61.98 డాలర్లు ఎగబాకి 3,044.14 డాలర్లకు ఎగబాకగా, వెండి 2 శాతం అధికమై 30.41 డాలర్లకు చేరుకున్నది. అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం మరింత ముదురుతుండటంతో పెట్టుబడిదారులు వేచి చూసేధోరణి అవలంభిస్తున్నారని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. మరోవైపు, యూఎస్ ఫెడరల్ ఒపెన్ మార్కెట్ కమిటీ విడుదల చేయబోయే మినిట్స్, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై విశ్లేషకులు దృష్టి సారించారని చెప్పారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని తిరుమలాయపల్లి, గన్నారం, జింకురాం తండా, కొండూరు, కాట్రపల్లి, మొరిపిరాల, మైలారం, కిష్టాపురం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు రాజ్యమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్, ఏపిఎం కిరణ్ కుమార్, పాలకుర్తి ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, ఎండి నయీమ్, గజవెల్లి శేఖర్, మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, గన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు చెట్టే ఎల్లేష్, తిరుమలయ్య పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరగాని రాజు, జింకురాం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు సర్వం, మొరిపిరాల గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల రాములు, కిష్టాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణుమూర్తి, మహిళా నాయకులు వనజరాని, షాజహాన్, జనగాం యాకయ్య, రాజిరెడ్డి, పీరని ప్రవీణ్, గుంటుక యాకన్న , పతంగి యాకయ్య, వశపాక ఎల్లయ్య, చిర్ర శ్రీధర్, భీమ్ రెడ్డి, మోహన్ రెడ్డి, చెడుపాక రాజు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేర్యాల పట్టణంలోని గాంధీచౌరస్తా వద్ద నత్తనడకన కొనసాగుతున్న బ్రిడ్జినిర్మాణం పనులను గురువారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పనులు చేపట్టి చాన్నాళ్లు గడిచినా అర్ధాంతరంగా రోజులతరబడి నిలిపివేస్తుండటంతో దుమ్మూ, దూళి వెదజల్లుతూ ప్రజలు, ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై గురువారం ఎమ్మెల్యే పల్లా బ్రిడ్జి పనులు పరిశీలించారు. పనుల్లో జాప్యం కారణాలతో పాటు స్థానికులు, చుట్టుపక్కలవారు పడు తున్న ఇబ్బందులు అడిగితెలుసుకున్నారు. అనంతరం సంబందిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ పనుల్లో జాప్యం జరుగుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, పనులు నిర్లక్ష్యం చేయకుండా వేగవంతం చేయాలని తెలిపారు. కడవేరుగు, నాగపురి దారిలో నెలకొన్న ఇక్కట్లుతో పాటు స్థానిక కుడిచెరువుకువెళ్లే మార్గాలకు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారని అడిగారు. బ్రిడ్జితో పాటు రోడ్డునిర్మాణానికి సంబంధించిన మ్యాపులతో రావాలని సూచించారు. పనులు వేగవంతం చేయించి త్వరితగతిన పూర్తిచేయాలని, పట్టణానికి శోభ ఇనుమడింపచేసేలా తీర్చిదిద్దాలని సూచించగా, 45రోజులలో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాగా బ్రిడ్జి నిర్మాణం పనుల నేపథ్యంలో కడవేరుగు దారిలోని జనావాసాల కు తాగునీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చగా, మునిసిపల్ కమీషనర్ నాగేందర్ తాగు నీరు సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఉన్న వారిలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐ సి డి ఎస్ సూపర్వైజర్ షబానా**

**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:**

రాబోయేతరం ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలనిపౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు. గురువారం రాయపోల్ మండలం రామారం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ లో భాగంగా చేతుల పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో పాటు చిన్నారులకు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం,రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం,మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు, ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ పోషణ పక్వాడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తహీనత తగ్గించేందుకు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆకుకూరలతో పాటు చిరుధాన్యాలను అందిస్తామని,రాగులు, జొన్నలు, పెసర్లు, సజ్జలు, బబ్బర్లు, ఉలువలు, పప్పులు మొదలగు వాటిని ఆహారంగా అందిస్తామని తెలిపారు. చేతి పరిశు భ్రత వలన కలిగే లాభాలు అపరిశుభ్రత వల్ల కలిగే సమస్యల పై అవగాహన కల్పించారు. మనం ప్రతిరోజూ తినే ఆహార పదార్థాలను చేతుల ద్వారానే తీసుకుంటామని అలాంటి చేతులు అపరిశుభ్రంగా ఉంటే అనేక కంటికి కనపడని సూక్ష్మజవులు క్రిములు చేతులపై ఉంటాయని, మనలాగే చేతులను శుభ్రం చేసుకోకుండా ఆహారాన్ని తీసుకుంటే అనారోగ్యానికి గురవుతున్నారు. తప్పనిసరిగా మలవిసర్జనకు తర్వాత భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రపరచుకోవడాన్ని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆ తర్వాతనే ఆహారపదార్థాలను భుజిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పున్నమ్మ , సరస్వతి, ఆయా రేణుక, గర్భిణి, బాలింత మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం...!

### ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం అని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు. గురువారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఘనపూర్ (స్టేషన్) మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి హాజరయ్యి, వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన (74) మంది లబ్ధిదారులకు 74 లక్షల రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ... పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం వరమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని, అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. ఈ కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం ఆర్థిక సహాయం కింద రూ. 1,00,116 ఇస్తోందని పేర్కొన్నారు. ఉగాది రోజున ముఖ్యమంత్రి ఆహార భద్రత కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీని కూడా ప్రారంభించారని గుర్తు చేశారు. పేదలు కడుపునిండా తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, లబ్ధిదారులు ఈ పథకాన్ని జాగ్రత్తగా సద్వినియోగించుకోవాలని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని కొత్తగా ప్రారంభించిందని, నిరుద్యోగ యువతీ, యువకులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని, ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. పెళ్లైన పేదింటి ఆడపిల్లలు ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయాన్ని సరైన రీతిలో ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# పూర్వపు వీఆర్వోలకు సర్వీస్ నిబంధనలు కొనసాగించాలి

### -స్క్రీనింగ్ టెస్ట్ మినహాయించాలి

### -తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

గ్రామ పరిపాలనను బలోపేతం చేయడంలో రైతాంగానికి సత్వర సేవలు అందించడంలో గొప్ప ముందడుగు. రాష్ట్ర వ్యాప్తంగా రద్దైన విఆర్ఓ/విఆర్ ఏ లుగా అపార అనుభవము కలిగిన విఆర్ఓ/విఆర్ఏ లను జిపిఓలుగా నియమించడానికి జిఓ యంయస్ నెం. 41 ద్వారా 10951 జిపిఓలుగా నియమించానికి గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులను మంజూరి చేసినందుకు అదే విధంగా ఇతర శాఖలకు బదిలీ చేయబడిన విఆర్ఓలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవడానికి 129, తేది. 29.03.2025 జారీచేసినందు కు సీఎం రేవంత్ రెడ్డికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కి తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు. జి వో 129లోని పేరా నెం.3(1) జిపిఓల విద్యార్హతను ఇంటర్మీడియట్ నిర్ధారించారూ. దీని వలన పదో తరగతి విద్యార్హత కలిగి దాదాపు 24,18,12, సంవత్సరాలు విఆర్ఓ లుగా పనిచేసి అనుభవము కలిగిన వారికి ఎంతో అన్యాయం జరుగుచున్నది. గత సర్వీసు అనుభవం పరిగణలోకి తీసుకుని విఆర్ఓలుగా పనిచేసిన వారిని జిపిఓగా నియమించబడటానికి కనీస విద్యార్హత 10వ తరగతికి కుదించాలి. పూర్వ విఆర్ వో లకు స్రీనింగ్ టెస్టు నిర్వహిస్తామని నిబంధన విదించారు. విఆర్ఓలు ఇప్పటికితీ గ్రామ స్థాయి అధికారిగా పనిచేసి అనుభవము ఉన్న కారణంగా స్క్రీనింగ్ టెస్టు నిర్వహించే నిబంధన మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. ఎలాంటి స్క్రీనింగ్ టెస్టు లేదా పరీక్ష నిర్వహించకుండా రెవెన్యూ శాఖకు తిరిగి రావడానికి ఆసక్తి కలిగి ఉన్న ప్రతీ పూర్వ విఆర్ఓను జిపిఓగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రెసా జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ "ఇప్పుడు ఇచ్చినటువంటి 129 జిఓ లోపం భూఇష్టంగా ఉన్నది. అనుభవం ఉన్న టెన్త్ ఉన్న విఆర్ఓ లను కూడా తీసుకోవాలి. గతం లో రెవిన్యూ లో వీఆర్వోలుగా చేసినటువంటి సర్వీస్ ని కలిపి ఇవ్వాలి. ఇందుకోసం ట్రెసా కూడా మద్దతుగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం"అని తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జి వో 129 ద్వారా పూర్వ వీఆర్వోలకు అన్యాయం జరుగుతుంది. సర్వీస్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు ఆ హక్కును కాపాడటం లో టీఎన్జి ఓ సంఘం ముందుంటుంది. ఈ విషయం ను రెవిన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశ గా ప్రయత్నం చేస్తాం అని తెలియజేశారు. తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో 121 ద్వారా అర్ధరాత్రి వీఆర్వోలను వివిధ శాఖ లకు కేటాయించి అన్యాయం చేసింది. మళ్ళీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం జీవో 129 ద్వారా గత సర్వీస్ ను జీరో గా ప్రకటించటం బాధాకరం. జీ వో 129 లో సవరణ జరిగే పోరాటం చేస్తాం అని తెలియజేశారు. అదేవిధంగా రీ- డిప్లాయిడ్ వీ ఆర్ ఓ అసోసియేషన్ -తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగుమూరి బాలకృష్ణ మాట్లాడుతు జీవో 129కు సవరణ చేస్తూ, ఎస్ఎస్సి చదువుకున్న వీఆర్వోలను కూడా జిపిఓలుగా తీసుకోవాలి. గతం లో రెవిన్యూ లో పనిచేసిన సర్వీస్ ను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా పూర్వ వీఆర్వో నాయకులు మన్నే గురుమూర్తి లవన్ సుధీర్ శీలం వెంకటేశ్వర్లు రామిశెట్టి శేఖర్ శ్రీనివాస్ షేక్ మస్తాన్ సాహెబ్ వీరభద్రం చంద్రశేఖర్ కోటయ్య కేశ్య దయాకర్ రెడ్డి సత్యవతి అనసూర్య వసంత బాయి బుల్లెమ్మా కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.






## పేదలపై మోయలేని భారాన్ని మోపుతున్న కేంద్రం

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్న బీజేపీ ప్రభుత్వం అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ పై రూ. 50 పెంచడాన్ని నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గ్యాస్ బండతో సీపీఐ నాయకులు ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పదకొండు సంవత్సరాల కాలంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలు అనేకసార్లు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని మండిపడ్డారు. ఎన్నికల సమయాల్లో తగ్గిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నిత్యవసర సరుకుల ధరలతో పాటు వంట గ్యాస్ కు మరోసారి రూ,50 పెంచి సామాన్య ప్రజల రక్తాన్ని పీల్చుకు తింటున్నారని విమర్శించారు. ధరలు అదుపు చేయకుంటే బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహా చారి, సుదర్శన్, మల్కని పార్థు, సురేందర్, బాలకృష్ణ గౌడ్, అంజయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కానుగుల లక్ష్మి కి ప్రభుత్వం నుంచి మంజూర్కెన 13500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిది సీఎం ఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధితుని బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి సూచించారు. ఈ సందర్భంగా బాధితురాలికి, వారి కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, మాజీ ధర్మకర్త ముత్యం నర్సింహులు గౌడ్, గొల్లపల్లి ఆంజనేయులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# బన్నీతో జోడీగా?

అగ్ర కథానాయిక సమంత నటనతో పాటు సినీనిర్మాణంపై దృష్టి పెడుతూ బిజీగా ఉంది. మరోవైపు సోషల్‌మీడియాలో కూడా యాక్టివ్‌గా మారింది. ఇటీవలే ఈ అమ్మడు 'ఎక్స్'లోకి రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణంలో రూపొందిస్తున్న 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నది. రెండేళ్లక్రితం వచ్చిన 'ఖుషీ' తర్వాత పెద్ద చిత్రాలు చేయలేదు సమంత. ఈ ఏడాది మాత్రం భారీ ప్రాజెక్ట్స్‌లో భాగమయ్యేందుకు సిద్ధమవుతున్నదని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఇటీవల ప్రకటించిన అల్లు అర్జున్-అట్లీ పాన్ ఇండియా చిత్రంలో సమంత కథానాయికగా నటించే అవకాశముందని చెన్నై ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు చోటుంటుందట. మరో నాయికను బాలీవుడ్ నుంచి తీసుకుంటారని తెలుస్తున్నది. 'సన్నాఫ్ సత్యమూర్తి' సినిమాలో బన్నీతో జోడీగా నటించింది సమంత. ఆ తర్వాత 'పుష్ప'లో ప్రత్యేకగీతంలో ఆయనతో నర్తించింది. ఒకవేళ అట్లీ-బన్నీ ప్రాజెక్ట్‌లో సమంత నాయికగా ఖరారైతే ఇది వాళ్లిద్దరికి హ్యాట్రిక్ కాంబినేషన్ కానుంది. అయితే ఈ వార్తల్లో వాస్తవమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే అంటున్నారు.



# షారుఖ్ సరసన లక్కీఛాన్స్

షారుక్‌ఖాన్ కుమార్తె సుహానాఖాన్ లీడ్‌రోల్ చేస్తున్న చిత్రం 'కింగ్'. ఇందులో షారుఖ్ ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకుడు. ఈ సినిమాలో షారుఖ్ భార్యగా దీపికా పదుకోన్ కనిపించనున్నదనీ, ఆమె పాత్ర నిడివి తక్కువగా ఉన్నా, కీలకమైన పాత్ర అనీ.. ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా సర్క్యులేట్ అయ్యింది. అయితే.. ఆ వార్తలో ఏమాత్రం నిజం లేదని దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తెలిపారు. అసలు 'కింగ్'లో ఆమెను తీసుకోవాలనే ఆలోచనే తమకు లేదని ఆయన తేల్చి చెప్పారు. ఆదిత్య చోప్రా త్వరలో 'పఠాన్ 2' నిర్మించనున్నారని, ఆ సినిమాలో అందరం షారుఖ్, దీపికా జోడీని చూడొచ్చని సిద్ధార్థ్ అన్నారు. ఇంకా ఆయన చెబుతూ.. 'కింగ్'లో పంజాబీ స్టార్ హీరోయిన్ సోనమ్ బజ్వా కీలక పాత్ర పోషించనున్నది. ప్రస్తుతం ఆమె హౌస్‌ఫుల్ 5, బాఘీ4 చిత్రాలతో బిజీగా ఉన్నది. 'కింగ్' ఆమె నటిస్తున్న అతిపెద్ద ప్రాజెక్ట్. ఇందులో ఆమె పాత్ర ఆసక్తికరంగా ఉంటుంది. దాని వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ఈ ఏడాది ఇండియాలో ఒక షెడ్యూల్ చేస్తాం. ఇందులో అభిషేక్ బచ్చన్ కూడా ఓ ప్రధాన భూమిక పోషిస్తారు.' అని సిద్ధార్థ్ ఆనంద్ తెలిపారు.



# తల్లీ కొడుకుల అనుబంధానికి దర్పణం

నందమూరి కల్యాణ్‌రామ్ నటించిన మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అగ్ర నటి విజయశాంతి కీలక భూమిక పోషించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. తల్లీకొడుకుల అనుబంధమే ప్రధానాంశంగా తెరకెక్కిన ఈ చిత్రం ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం చిత్తూరులో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమాలోని రెండోపాటను మేకర్స్ విడుదల చేశారు. 'ముచ్చటగా బంధాలే..' అంటూ సాగే ఈ పాటను రఘురామ్ రాయగా, అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచారు. హరిచరణ్ ఆలపించారు. అమ్మ స్వభావాన్ని హైలైట్ చేస్తూ రఘురామ్ ఈ పాట రాశారని, కొడుకు విజయం కోసం తపించే తల్లి మనసు ఈ పాటలో ఆవిష్కృతం అయ్యిందని మేకర్స్ తెలిపారు. తల్లీకొడుకుల ప్రేమతోపాటు సాయి మంజ్రేకర్‌తో హీరో రిలేషన్‌ని కూడా ఈ పాటలో చూడొచ్చు. సోహైల్‌ఖాన్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కథనం: శ్రీకాంత్ విస్సా,





# రెండొందల శాతం నచ్చుతుంది

"టిల్లు స్కేర్' తర్వాత ఎలాంటి కథలు చేయాలని చాలా ఆలోచించాను. అదే మీటర్‌లో ఉండాలి కానీ.. కథ మాత్రం కొత్తగా అనిపించాలనుకున్నా. 'జాక్' కథ వినగానే 'టిల్లు స్కేర్' తర్వాత ఇదే పర్‌ఫెక్ట్ సినిమా అనిపించింది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'జాక్-కొంచెం క్రాక్'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. వైష్ణవి చైతన్య కథానాయిక. ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిద్ధు జొన్నలగడ్డ..'జాక్' కోసం మంచి టీమ్‌తో పనిచేయడం ఆనందంగా ఉందని, 'టిల్లు' సిరీస్‌లో వచ్చిన చిత్రాలతో తనకు ఓ కామెడీ టైమింగ్ కుదిరిందని, దానిని 'జాక్'లో మిస్ అవకుండా చూసుకున్నానని తెలిపారు. 'సిద్ధులో ఉన్న స్పార్క్‌ని ఎప్పుడో కనిపెట్టాను. అది ఈ సినిమాలో వైల్డ్‌ఫైర్‌లా ఉంటుంది. కథానాయిక వైష్ణవి చైతన్య ప్రతీ సీన్‌లో అద్భుతంగా నటించారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను ఎంజాయ్ చేస్తారు' అని దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పేర్కొన్నారు.

# వంట గ్యాస్ ధరల పెంపునకు నిరసన

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**డిండి/ అక్షిత ప్రతినిధి :**



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచినందున వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నేడు ఉదయం 10 గంటలకు డిండి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ డిండి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని కావున సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు,కౌన్సిల్ సభ్యులు,గ్రామ శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# డి.సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలి వేంద్రము ప్రారంభం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

దివంగత మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ డి సురేష్ నాయక్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ లో చలి వేంద్రము ఏర్పాటు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈ ట్రస్టు ద్వారా సంక్షేమ పనులను ప్రారంభించింది, కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం మాదాపూర్ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ డి.సురేష్ నాయక్ చేసిన కృషిని అతిథులు ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ అభినందించారు. ఈకార్యక్రమంలో యం బి సి చైర్మన్ జెరిపేటి జైపాల్, ఎన్ రఘునందన్ రెడ్డి, మరియు మండల ముఖ్య నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు, ప్రస్తుత మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ డి.నగేష్ నాయక్అధ్యక్షతన ఈ కార్యక్రమమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# గంజాయి తో పట్టుబడ్డ రాపిడో డ్రైవర్ అరెస్ట్..




**అక్షిత న్యూస్ / గాజుల రామారం**

: పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లో సుచిత్ర చౌరస్తా వద్ద గంజాయి విక్రయిస్తున్నాడన్న సమాచారం ఆధారంగా పేట్ బషీరాబాద్ పోలీసులు మెరుపు దాడి చేశారు. దర్యాప్తులో షైక్ అబ్దుల్ వసీమ్ (29) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. అతడు షాహిన్ నగర్, బాలాపూర్, రాజేంద్రనగర్ (రంగారెడ్డి) కు చెందిన రాపిడో బైక్ రైడర్ గా గుర్తించారు. పోలీసులు అతడిని పట్టుకొని విచారించగా, అతడి వద్ద 900 గ్రాముల గంజాయి ఉన్నట్టు బయటపడింది. ఆ గంజాయిని అమ్మేందుకు సుచిత్ర చౌరస్తాకు వచ్చానని వసీమ్ ఒప్పుకున్నాడు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని వెల్లడించారు..

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.

## వేపూరి తిరుపతమ్మ సుదీర్.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్.

**నడిగూడెం,అక్షిత న్యూస్:**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండలంలోని నడిగూడెం, నారాయణపురం, రత్నవరం గ్రామాలలో పిఎసిఎస్, ప్రభుత్వ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న కింటాకు 500 రూపాయల బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దేవబత్తిని రమేష్ ప్రసాద్,దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్,వినయ్ వర్ధన్ బాబు,శెట్టి సతీష్, గుండు మహీందర్ గౌడ్,వట్టికూటి గురునాథం,భారీ వెంకన్న,బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య,కంభంపాటి శ్రీనివాస్, లంజపల్లి సైదులు,ఎలక వెంకటరెడ్డి,సుధీర్ రెడ్డి, శ్రీను,డైరెక్టర్ల వెంకటరెడ్డి,సుధాకర్ రెడ్డి,బొందయ్య,ఏపిఎం రామలక్ష్మి,ఆర్ఐ గోపాల్ రావు,సిఈఓ కిరణ్,పంచాయతీ కార్యదర్శి పృధ్వి,ఐకెపి సిబ్బంది జ్యోతి, మంజుల,భవాని, దుర్గాప్రసాద్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఫ్రీ

## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**




ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తహశీల్దార్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఇసుక సరఫరా, రెండు పడక గదుల లబ్ధిదారులకు కేటాయింపు, రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్,సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు లబ్ధిదారులకు కావలసిన ఉచిత ఇసుక సరఫరా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించితహశీల్దార్ కు ఇసుక సరఫరా కేటాయింపు కు పంపించాలని అన్నారు.జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఉచిత ఇసుక సరఫరాప్రధానంగా సి.సి.కుంట మండలం నెల్లికొండి,చిన్న వడ్డే మాన్,అప్పంపల్లి,గూడూరు,మూసా పేట మండలం పోల్కంపల్లి, అడ్డాకుల మండలం కన్మ నూరు, ఫోన్ కల్, రాచర్ల రీచ్ ల నుండి ఉచిత ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు.జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయం తో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా ఫిల్టర్ ఇసుక తయారీ అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో రేషన్ కార్డుల కు వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు.డబుల్ బెడ్ రూం లు ఇంకా కేటాయించని వాటికి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని తహశీల్దార్ల కు సూచించారు.సి.ఎం.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్,గద్వాల గనుల శాఖ సహాయ సంచాలకులు బి.వెంకట రమణ, అర్.డి. ఓ నవీన్, గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెన పోషణ






## ఐసీడీఎస్ పీఓ రేఖల మమత

**మిర్యాలగూడ ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి :**

ప్రతిపాదిత నేపద్యం-1 మొదటి1000 రోజులపై దృష్టి నేపథ్యంలో పోషణ మాసం కార్యక్రమం మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో ఐసీడీఎస్ పీఓ రేఖల మమత అధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడల్లో గురువారం నిర్వహించారు. మిర్యాలగూడ మండలం బండమీదగూడెం సెక్టార్ పరిధిలోని తడకమల్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. శిశువులలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి చేతులు కడుకోవడం పరిశుభ్రత నిర్వహించడంపై తల్లులకు అవగాహన కలిపించారు. రక్తహీనత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రక్తపరిక్ష శిబిరం ను ఏర్పాటు చేశారు. రక్తపరిక్ష శిబిరంలో గర్భిణిలకు కౌమారదశలో ఉన్న పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు.గర్భిణీ, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లల తల్లులకు, కౌమారదశ బాలికలకు రక్తహీనత గురించి అవగాహన కలిగించి, చేతుల పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్ధాలను గురించి వివరించారు. ఆరోగ్యలక్ష్మి ఒక్కపూట సంపూర్ణ భోజనం అంగన్వాడీ కేంద్రంలో ప్రతీ గర్భిణీ, బాలింత తిని వెళ్లాలని అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు సూపర్ వైజర్ హేమాదేవి, గ్రామకార్యదర్శి మురళీమోహన్, లేబ్ టెక్నీషియన్ సైదులు, జిల్లా మహిళా సాధికారత లిటరసీ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు అబేదా, జి.మాధవి మెహరున్నిసా, జ్యోతి, భారతి, హెల్పర్లు జె.లక్మమ్మ టి.మణెమ్మ, వి.అంజమ్మ, ఆశ కార్యకర్త బి.శైలజ ఎఎన్ఎం బి.వనజ గర్భిణీ ,బాలింతలు, కిశోరబాలికలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు విద్యానగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షంలో బాగంగా చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు మల్టీ గ్రైన్ పై అవగాహన తల్లులకు కల్పించారు. ఆశా వర్కర్లుటీచర్స్ చిన్నమ్మ, లత, నర్మద, హెల్పర్స్ విజయలక్ష్మి పాల్గొన్నారు. పోషణ పక్షంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు, కౌమారదశ బాలికలకు రోజు తీసుకునే పోషకాహారం ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని పరిశుభ్రంగా లేనియెడల రోగాల బారిన పడతామని తెలియజేస్తూ స్త్రీలలో రక్తహీనత నిర్మూలనకు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు, తగు జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పి నాగలక్ష్మి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సభ్యులు ఆశా వర్కర్స్ రాణి, మల్లీశ్వరి అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, ఝాన్సీ, సరిత, పద్మ, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు యువకులు పాల్గొన్నారు.

# నాణ్యతతో ఉంటే మద్దతు ధర






## రైస్ మిల్లర్స్ నేతలు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి :**

నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇస్తామని మిర్యాలగూడ రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్యలు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ లతో రైస్ మిలర్స్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్ ల సమక్షంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ధాన్యం విపరీతంగా వస్తుందని, కొన్ని మిల్లులకే రావడం వల్ల సమస్య తలెత్తుతున్నదని వారన్నారు. హెచ్ఎంటి ధాన్యం వద్దే సమస్య వస్తున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం సన్న బియ్యం సబ్సిడీ ఇస్తుండటంతో బియ్యం మార్కెట్ పడి పోయిందని, హైదరాబాద్ లో బియ్యం ధర తగ్గిందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి చెందిన సుమారు 90 శాతం ధాన్యం కొనుగోలు చేశామని, ఇంకా 10 శాతం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ధాన్యం ట్రాక్టర్లను మరికొన్ని మిల్లులకు తరలిస్తున్నామని, వెసులుబాటు కలుగుతుందని వారన్నారు. వారి వెంట జిల్లా పౌరసరఫరాలు అధికారి తహసీల్దార్ ఎన్.హరిబాబు, డిప్యూటీ తహశీల్దార్ ఎండి. జావేద్, రైస్ మిలర్స్ అసోసియేషన్ కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్, రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 11 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## మద్దతు ధర కల్పించడంలో పాలకులు విఫలం



వార్త 8లో

# సన్న బియ్యం పేదలకు వరం

**లబ్ధిదారులతో సహపంక్తి భోజనం ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసన సభ్యులు  బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.



వార్త 2లో



## ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు..

వార్త 8లో



## వ్యవసాయాన్ని పండగగా మార్చిందే కాంగ్రెస్...

వార్త 8లో



## ప్రీ ప్రైమరీ స్కూల్‌గా అంగన్వాడిలు

సమగ్ర  మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాథమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి.

వార్త 2లో

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మి**



వార్త 2లో



## వెల్లంకి ప్రజల కృతజ్ఞతలు

వార్త 8లో

# సన్న బియ్యం పేదలకు వరం

## లబ్ధిదారులతో సహపంక్తి భోజనం ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నానని చెప్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు బండీ యాదగిరిరెడ్డి, , వెంకటయ్యలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

## ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి అంటురోగాలను అరికట్టాలని ఐసిడిఎస్, దామరచర్ల ప్రాజెక్టు, సూపర్ మాడ్గులపల్లి సెక్టరు వైజర్,లక్ష్మి అన్నారు.గురువారం మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణపక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్బంగా అంగన్వాడీ వాడి కేంద్రంలోని చిన్నారుల తల్లిదండ్రులు బాలింతలు గర్భిణీనులు కిషోర బాలికలకు 1000రోజుల ప్రాముఖ్యతతో పాటు పిల్లలకు అంటువ్యాధులు నివారణ, చేతుల పరిశుభ్రత (హ్యాండ్ వాష్) పై అవగాహన కల్పించారు. పోషక విలువలు పౌష్టికాహారం తీసుకోవడం వలన గర్భిణీలు, బాలింతలకు చిన్నారులకు కలిగే ఆరోగ్యం ప్రయోజనాలను వివరించి వేసవిలో మండుతున్న ఎండల తీవ్రతకి తట్టుకునేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోని మంచినీటిలో కలుపుకొని తరుచుతాగాలని ఆమె సూచించారు. అనంతరం ఆశ్రిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాను అరికట్టడం, బాల్యవివాహాల వలన జరిగే నష్టాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన తదితర విషయాలపై ఆర్గనైజర్ ఝాన్సీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుశీల మరియమ్మలతో పాటు పిల్లలల,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జుజ్జుల్ రావు పేట గ్రామానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అందించిన కొరిపల్లి శ్రీనివాస్





**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కెవివివి కొరిపల్లి వెంకయ్య - వెంకటమ్మ వేదసంహిత ట్రస్టు ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జుజ్జుల్ రావు పేట గ్రామానికి విగ్రహాన్ని అందజేశారు.డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (కెవివివి ట్రస్ట్ చైర్మన్) తల్లిదండ్రులు కూతురు జ్ఞాపకార్థంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామస్తులకు ఇవ్వనైనది . మహానుభావుల జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సేవే మార్గంగా సేవ లక్ష్య వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి నీ ఆదర్శంగా తీసుకొని ఎందుకు సాగుతాన తెలిపారు ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పడిశాల వెంకన్న దాట్ల సతీష్ కిన్నెర వెంకన్న రవి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. ట్రస్టు ద్వారా మా గ్రామానికి విగ్రహాన్ని వితరణ చేసిన డా.కొరిపల్లి శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్‌గా అంగన్వాడిలు

**మిర్యాలగూడ ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి :**

సమగ్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాథమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి. తొలుత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనేపూర్వ ప్రాథమీక విద్య (ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్)అందించనున్నామని మెటీరియల్ సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం అందించింది. అయితే జాతీయ విద్యా విధానంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ తప్పని సరి అని పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి - పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా పేర్ల బోర్డులను తయారు చేసి ఆయా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ప్రాజెక్టులకు పంపించారు. మండలాల్లో, పట్టణాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల గ్రామాల పేర్లు ముద్రించి పంపారు. వీటిని ఎప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చెస్తారని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను ప్రశ్నించగా త్వరలో ఏర్పాటు చేస్తామని వివరించారు. మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందస్తు ప్రాథమిక విద్య తప్పనిసరిగా అందస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల భవనాల గోడలపై పూర్వ ప్రాథమిక పాఠశాలల బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు.




# యుక్తధార పోర్టల్ లో ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్ధతిలో గుర్తించాలి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను వాటర్ షెడ్ పద్దతిలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరం నందు 23 మండలాల ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ కు యుక్త ధార శిక్షణ తరగతులలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో వివధ పనులు వాటర్ షెడ్ పద్ధతి లో ఎత్తు పల్లాల నుండి దిగువపల్లం వరకు సంబంధించిన పనులను,వాటర్ షెడ్ కాన్సెప్ట్ లో భాగంగా యుక్తధార పోర్టల్ లో గుర్తించవలసిందిగా, ఉపాధి హామీలో వాటర్ షెడ్ పద్ధతి ప్రకారంగా ఎన్ ఆర్ ఎం హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను గుర్తించవలసిందిగా చెప్పారు. అదే విధంగా ఇవే పనులను జిల్లాలో, మండలాలలో,గ్రామాలలో అమలు చేసే విధముగా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# గ్యాస్ మంటలు

## గ్యాస్, సిలిండర్లతో మహిళల నిరసన




**అక్షిత న్యూస్, వేములపల్లి:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళాసంఘం ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి , వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధన- శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వంటగ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం తో సామాన్య మధ్యతరగతి కుటుంబాల మహిళలు సిలిం డర్లపై వంటలు చేసే పరిస్థితి లేక పొగ తిరిగి కట్టెల పొయ్యిపై వంటలు చేసే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచినవంటగ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని లేనిపక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలందరిని సంఘటితం చేసి కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికివ్యతిరేకంగా ఐక్యపోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నాయ కురాళ్లు జానకి,సంధ్య.బి.శాంతి బి అరుణ, కే సుగుణమ్మ పాల్గొన్నారు.

# విద్యతోనే మన జీవితాలలో వెలుగులు

## -ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

చీకటిలో దారిద్యంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా అణగారిన మన బ్రతుకులు విద్యతోనే బాగుపడతాయని మన జీవితాలలో వెలుగులు నింపుతాయని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి మాసోత్సవాల ను పురస్కరించుకొని మహిళలు విద్య చట్టాలు పరిష్కార మార్గాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్రం సిద్ధించి అనేక దశాబ్దాలు గడిచిన దళిత వర్గాలు అంటే సమాజంలో చిన్న చూపు వివక్షత ఇంకా సమస్య పోలేదని ఫాదర్ ప్రవీణ్ కుమార్ హత్య ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. దేశంలో బహుజనులైన వారు పాలకులుగా ఉండాల్సి ఉండగా కేవలం కొద్ది శాతం మంది మాత్రమే పాలించడం వెనుక విద్య ముఖ్య కారణంగా అభివర్ణించారు.దేశానికి స్వాతంత్రం రాకముందు దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాల దీనస్థితి లో మార్పులు తీసుకుని వచ్చేందుకు మహాత్మ జ్యోతిబా పూలే చేసిన కృషి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు పొందుపరిచిన హక్కులు వల్లనే నేడు మనం ఈమాత్రమైన జీవితాలను అనుభవిస్తున్నామన్నారు.గుడిసె కూడా లేని కేవలం పశువుల పాకలో తాను తన తల్లిదండ్రులు జీవించిన ఆనాటి పరిస్థితులను వివరిస్తూ పూలే అంబేద్కర్ తమ జీవితాలను త్యాగం చేసి తమలాంటి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు.ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన అనేక చట్టాలు నిర్మించిన పాఠశాలలు ఏర్పాటుచేసిన హాస్టళ్ళు పూలే అంబేద్కర్ లా ఉద్యమాలు తనలాంటి వాడిని దేశ విదేశాలలో పాఠాలు ప్రసంగాలు చేసే స్థాయికి తీసుకెళ్లాయన్నారు. విద్య యొక్క అవశ్యకతను గుర్తించి తమ పిల్లలను మాత్రమే కాకుండా తాము కూడా చదువుకొని సమాజం రాజ్యాంగం గురించి అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజులలో మీరు బాగుపడటమే కాకుండా సమాజాన్ని కూడా బాగు చేసే ప్రయత్నాలను ఇప్పటినుండే ప్రారంభించాలని సూచించారు. ఎస్బిఐ టి విద్యా సస్థల డైరెక్టర్ ధాత్రి



మాట్లాడుతూ పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను విస్తృత పర్చాలని సూచిస్తూ పూలే అంబేద్కర్ వంటి వారి కృషితోనే ప్రస్తుతం తాను ఈ స్టేజి పై నిలబడి మాట్లాడుతున్నానని తెలిపారు. ఆదివాసి మహిళ పారిశ్రామికవేత్త బిఎన్ రత్న మాట్లాడుతూ విద్య తోపాటు మహిళలకు స్వాలంబన ముఖ్యమైన అవసరమన్నారు. కాబట్టి మహిళలు ఓ మహిళ మేలుకో దేశాన్ని ఏలుకో అనే మాటను మర్చిపోకూడదన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీ కళ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక అభ్యాసనగా మాత్రమే కాకుండా వారి ఆశయాలను ముందుకు తీసుకునే వెళ్లే విధంగా మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. లెక్చరర్ విజయ్ కుమారి మాట్లాడుతూ మన అణగారిన వర్గాల అభ్యున్నతికి సమాజంలోని వెళ్ళుని పోయిన రుగ్మతలను రూపుమాపే క్రమంలో తొలి సామాజిక ఇంజనీర్లుగా బుద్ధుడు పూలే మొదటి వరుసలో ఉన్నారని వారి ఆశలు ఆశయాలకు అనుగుణంగా ఈనాటి నుండి మనం మన జీవితాలను అంకితం మొనర్చాలని సూచించారు. తొలుత మహనీయులు వీరనారీమణుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ ఫాతిమా జోహార సామాజిక ఉద్యమకారులు గిరిజన నాయకులు సురేష్ నాయక్ వీరన్న నాయక్ మీగడ రామారావు పగిడిపల్లి నాగేశ్వరరావు నకిరీకంటి సంజీవరావు రవీందర్ నాయక్ శివ రమేష్ మేఘన సుజాత రమణి అఖిల్ నాగలక్ష్మి జగదీష్ మురళి సత్యనారాయణ సమితి నాయకులు త్రివేణి జ్యోతి విజయ సుశీల కవిత రమా కల్పన చందు లక్ష్మి నాగేంద్ర ఝాన్సీ ప్రమీల పూజ శ్రీ సుభద్ర భవాని ఉషా లలిత సునీత శ్రీదేవి స్వాతి చంద్ర శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల తలపిస్తున్న నీటిలో సీపీఐ నాయకులు నిరసన



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తా కొద్దిపాటి వర్షానికే చెరువుల తలపిస్తుండటంతో గురువారం సీపీఐ నాయకులు నీటిలో నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని అంగడి బజార్ చౌరస్తాలో ప్రతి మంగళవారం కూరగాయల సంత జరగడంతో పాటు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చెరువును తలపించడంతో ప్రజలు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి అంగడి బజార్ చుట్టుపక్కల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి పట్టణాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలను ఏకం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల మోహన్, జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, మల్కాని పార్థు, గజ్జల సురేందర్, మల్లం అంజయ్య, బూరుగు సత్తయ్య, సిరిగిరి రాజు, నర్సయ్య, జహులమద్దిన్, ఇస్తారి, కనకవ్వ, రాజవ్వ, మల్లవ్వ, లచ్చవ్వ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గుర్రై రెండు ఎడ్లు, ఒక్క బర్రె మృతి...

**రైతును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....**

జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన మర్రికింది ఎల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు, ఒక్క బర్రె పిడుగుకు గుర్రై మృతి చెందాయి. ఈ అకస్మాత్తుగా జరిగిన ఘటనతో రైతుకు తీవ్ర నష్టం బుధవారం రాత్రి సమయంలో జరిగింది... ఈ విషయాన్ని తెలుసుకున్న జనగాం ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, గురువారం బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. వారి బాధను అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. తర్వాత స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి, ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లయ్య వంటి సామాన్య రైతులకు ఇలాంటి విపత్తులు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులను తెచ్చిపెడుతున్నాయన్నారు... ప్రభుత్వ సహాయం వెంటనే అందే దిశగా తాను కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వీరి వెంట బి. కృష్ణంరాజు, మునిసి రాజు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# హామీలను నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి చేర్యాల**

పట్టణంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ముస్త్యాల బాల నర్సయ్య, ము స్త్యాల నాగేశ్వరరావు ,అంకు గారి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారానికి వచ్చి 16 నెలలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత వచ్చినప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బి ఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరిగబెట్టింది ఏమి లేదని అన్నారు. రాష్ట్ర వ్యవసాయంపై ప్రభుత్వానికి ముందు చూపు లేక నీటి కరువును తీసుకొచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేకపోవడం విచారకమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఈనెల 27న వరంగల్లో జరిగే (ఎల్కతుర్తి) భారీ బహిరంగ సభకు విజయవంతం చేయడానికి పట్టణంలోని అన్ని వార్డుల మాజీ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు పట్టణం నుండి ప్రజలను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాజీ మున్సిపల్




ఫ్లోలీడర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, నాయకులు మేడిశెట్టి శ్రీధర్ ,పూర్మా వెంకటరెడ్డి, శివ గారి అంజయ్య, తాడం రంజిత కృష్ణమూర్తి, బిరెడ్డి ఇన్నారెడ్డి , ఎండి ఇక్బాల్, యాట యాదగిరి ,పచ్చి మడ్ల సిద్ధిరాములు గౌడ్, మానస గౌడు, పాక పరశురాములు, ఎర్రోళ్ల రామచంద్రం , బాగన్న,యాట బిక్షపతి, శీను ,ఒగ్గు శ్రీశైలం, భూమిగారి రాజేందర్, బాచి, కందుకూరి సిద్ధి లింగం, అమర్ గౌడ్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత పటణంతో మానసిక ప్రశాంతత చేకూరుతుంది

### జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

భగవద్గీత పట్టణంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు అన్నారు గురువారం స్థానిక కేఎస్ అపార్ట్మెంట్లో ఇటీవల భగవద్గీత పటణంలో గోల్డ్ మెడల్ సాధించిన కనుమర్లపూడి స్వప్నకు శాలువా బొకేతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఒక్కరూ భగవద్గీత పటణం ఎంతో అవసరమని దీనితో మానసిక ప్రశాంతత కలిగి మంచితనంతో జీవించేందుకు దోహదపడుతుందని వారన్నారుఒక మహిళగా,గృహిణిగా, భగవత్ గీత 18 అధ్యాయాలు 700 శ్లోకాలు పటించడం, అందులో గోల్డ్ మెడల్ సాధించడం స్వామి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం చాలా అభినందనీయం కొనియాడారు జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘ%శీ%. ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డోగుపర్తి హైమావతి. కొండూరు మాధవి ఓరుగంటి స్వాతి అన్నం లావణ్య వంగవీటి సత్యవతి బ్రాహ్మణపల్లి భార్గవి దివ్వేల బీసా ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లో వసతులేవి

## రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు

**అక్షిత న్యూస్,వేములపల్లి:**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అరకొరగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులను కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని సల్కునూరు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సీనియర్ నాయకులు కనకయ్య, మద్దిరాల రంగారెడ్డిలతో కలిసి ధాన్యాన్ని పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తీసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకోని వచ్చి రాసులుగా పోసి రోజులు గడుస్తున్నప్పటికీ కాంటాలు వేయకుండా కాలయాపన చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తంచేశారు. అకాల వర్షం వస్తే ఐకెపి కేంద్రంలోని రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం తడిస్తే నష్టపోయేది రైతులేనని అధికారులకుఈ విషయం ఎందుకు అర్థం కావట్లేదన్నారు,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి వసతులు, రక్షణ లేకుండా పుట్ల కొద్ది ధాన్యం ఎడారిలో పడి ఉన్నప్పటికీ కాంటాలు వేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నరని అయన ప్రశ్నించారు. ఐకెపి కేంద్రంలో పోసిన ధాన్యం అనుకోకుండా వర్షం వచ్చి రైతులు నష్టపోకుండా ఉండాలంటే వెంటనే కాంటాలు వేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు మద్దిరాల రంగారెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి రైతులు రోశయ్య సత్యం సైదులు చిటికెల యశోద లింగమ్మ లక్ష్మమ్మ కళమ్మ రేఖ ఎల్లయ్య గురజా రాణమ్మ రేఖ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# వడ్డెర బస్తీలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం.. పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గ్రామ సంస్కృతి ,సాంప్రదాయాలకు, భద్రతకు సంబంధించిన అనేక అంశాలకు ముఖ్యపాత్ర బొడ్రాయి పోషిస్తుందని, బొడ్రాయిని అన్ని గ్రామాలలో నెలకొల్పుకుని దుష్టశక్తులను గ్రామంలోకి రాకుండా ఆపదల నుండి కాపాడుతుందని మనందరి నమ్మకం, గ్రామాల ఐక్యతకు, శుభకార్యాలకు చిహ్నంగా నిలుస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లోని వడ్డెర బస్తిలో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిస్థాపన లో అయన ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, వెంకటేష్ ,నారాయణ, బాలరాజ్ ,సాయి తిరుపతి, శ్రీను, పాండు పాల్గొన్నారు.



# బీజేపీ కో హఠావో.. బీసీ రిజర్వేషన్స్ బచావో...

**-బీసీ వ్యతిరేక పార్టీకి ఎందుకు ఓటెయ్యాలి: దూడల సిద్ధయ్య గౌడ్....**

**-11 ఏండ్లుగా ప్రధాని మోదీ బీసీలను మోసం చేస్తున్నారు....**

**-బీసీల కోసం కాంగ్రెస్ ఆది నుంచి ఎంతో చేసింది....**

**-సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావంతో మిగతా రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్ల చర్చ మొదలైంది....**

**-బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏనాడు బీసీలకు టైం ఇయ్యలే....**

**-బీసీ పోరు గర్జన ధర్నా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బీజేపీ కో హఠావో..బీసీ రిజర్వేషన్స్ బచావో అనే నినాదంతో ఇకపై ఆందోళన చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు దూడల సిద్ధయ్య గౌడ్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ వ్యతిరేక బీజేపీకి బీసీలు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు... బీసీలను 11ఏండ్లుగా ప్రధాని మోదీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఓబీసీ ప్రధాని అని చెప్పుకునేందుకు సిగ్గుపడుతున్నామన్నారు. తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా పెద్ద మనసుతో కాంగ్రెస్ సర్కార్ బిల్లులను ఆమోదిస్తే..వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ముందుకు రావడంలేదని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే..మతంతో సంబంధంలేని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ మహిళలకు సబ్ కోటా ఎందుకు ప్రకటించలేదని నిలదీశారు. ఈనెల 2న బీసీ సంక్షేమ సంఘం జాతీయ రథసారధి జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన బీసీ పోరు గర్జన మహా ధర్నాకు తెలంగాణ రాష్ట్రంలోని 12 బీసీ సంఘాలు, మహారాష్ట్ర, ఏపీ, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీసీలు ఈ ఆందోళనకు తరలి వచ్చారని, అలాగే బీసీలు చేస్తున్న ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం తెలపడంతో మిగతా రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ మొదలైందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.



**-కేసీఆర్ ను కలిసేందుకు అవకాశమియ్యలే**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ రథసారధి జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం బృందం ఎప్పుడు బీసీ సమస్యలపై కలుద్దాం అన్న కేసీఆర్ అవకాశం ఇవ్వలేదని జనగామ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూడల సిద్దయ్య గౌడ్ చేశారు. కేసిఆర్ ను కొందరు పెద్ద సార్ అని పిలుస్తారని..అయితే ఆయన పెద్దసారో..పెగ్గుసారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కానీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సమస్యలు చెప్పుకునేందుకు బీసీలకు అవకాశం దక్కిందన్నారు. మోదీ మాత్రం ప్రతిపక్షాలు విమర్శలు చేసినప్పుడే బీసీ కార్డు వాడుకుంటున్నారని, ఆయన నిజమైన బీసీ కాదన్నారు. ఉల్లిపాయ, ఎల్లిపాయ లేకుండా శాకాహారం తినే ప్రధాని బీసీ ఎలా అవుతారని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం అంటున్నది. బీసీల్లో హిందువులు లేరా? సిక్కులకు రిజర్వేషన్స్ ఇస్తలేరా? అట్లాంటప్పుడు మైనార్టీల పేరుతో అడ్డుకోవడం భావ్యం కాదన్నారు. జనగణనలో కులగణన చేపడితే దేశ సమగ్రత దెబ్బతింటుందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్ గౌడ్, జయ మల్లేశం, వనమైన వెంకటేష్ గౌడ్, బత్తిని అశోక్ గౌడ్, జితేందర్, నారాయణ గౌడ్, రవీందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి:

**మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్...**



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరను తగ్గించాలని... బచ్చన్నపేటలోని జనగామ సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు పెంచకున్నా దేశంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలపై గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై ధరల భారాలు మోపుతుందని అన్నారు. దేశ ప్రజలపై పన్నుల పేరుతో అధిక ధరలపన్నులు వేస్తూ... నడ్డి విరుస్తుందని దేశ ప్రజల పైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ... అలాగే ధరల భారాలు మోపుతూ... పేదల పొట్ట గొడుతూ... అంబానీ ఆదని లాంటి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తూ... వారికి ఊడిగం చేస్తుందని అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగల అశోక్, గోలకొండ ఈదమ్మ, నాయకులు గుండ రవి, గంధ మల్ల నరసింహ స్వామి, గంగరబోయిన సమ్మయ్య, కుడుదుల సిద్దయ్య, శ్రీపతి మల్లయ్య, బత్తుల బాలయ్య, కొమ్ము శిరీష, కొలుగూరి రాణి, కడప లక్ష్మి, కస్తూరి కవిత నవనీత, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి ప్రజల కృతజ్ఞతలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో 50 కెవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో 12వ వార్డులో తీవ్ర సమస్య ఏర్పడినది. ఈ సమస్యను గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు సమస్యను వివరించారు. వెంటనే స్పందించి చౌటుప్పల్ విద్యుత్ డిఈఈ అధికారితో, రామన్నపేట ఏడిఈ, ఏఈ అధికారితో మాట్లాడి 100 కే.వి.ఏ ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు, చౌటుప్పల్ డీఈఈ అధికారికి, రామన్నపేట ఏడిఈ, ఏఈ కి, గ్రామ లైన్మెన్ కు మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# అయ్యప్ప జన్మదిన వేడుకలకు పట్టణ ప్రజలు భారీగా పాల్గొనాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

శుక్రవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించను నట్లు తెలిపారు పట్టణ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించి స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామి వారి దేవాలయ కమిటీ సహకారంతో శ్రీ మణికంఠ భక్త బృందం ఆధ్వర్యంలో దాతల సహకారంతో దిగ్విజయంగా ఐదవ సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో గురుస్వాములు భక్తులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు కోరారు.



# శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల,నాయకుల ఆత్మీయ కలయిక..






## ..బి.ఆర్. ఎస్ పార్టీ రజతోత్సవసభ కార్యక్రమంను విజవంతం చేయాలని పార్టీ శ్రేణులకి పిలుపు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బిఆరెస్ నేతలు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం మియాపూర్ లో శేరిలింగంపల్లి నియోజక వర్గంలో నీ సీనియర్ సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి రంగా రావు ల ఆధ్వర్యంలో మియాపూర్ లోని అతిధి ఫంక్షన్ హాల్ లో గురువారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు నాయకులు ప్రతి ఒక్కరు హాజరై నారు. ఈ సందర్భంగా భాగంగా సాయిబాబా మరియు రోజాదేవి, రంగా రావు లు మాట్లాడుతూ ఏప్రిల్ 27 న జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ సభకు ప్రతి డివిజన్ నుండి ముఖ్య నాయకులు, ప్రతి కార్యకర్త హాజరై సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. నాయకులు పోయినంత మాత్రానా పార్టీ బలహీన పడలేదనీ, క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఉందని తెలిపారు. ఉద్యమం నుండి మొదలైన రాజకీయ పార్టీ మళ్ళీ అదే ఉద్యమం ల మొదలై పూర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారబోయిన రవియాదవ్, పురుషోత్తం యాదవ్, మిద్దేల మల్లారెడ్డి, రోజా కలధిండి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, సీమల రమేష్ కురుమ, బాబు మోహన్ మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, శ్రీనివాస్, బాబూమియా, జమీర్ సలీం, గుర్ల తిరుమలేష్, శ్రీకాంత్ యాదవ్, భద్రయ్య, ఎర్ర బెల్లి సతీష్ రావు, అల్లావుద్దీన్ పటేల్ , రాములు, పెద్ద భాస్కర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తీసుకవెళ్ళండి

## పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ఘటనల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను యజమానులకు అప్పగించడానికి నిర్ణయించినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను హనుమకొండ భీమారం, సి.ఆర్ పి. ఎఫ్ కేంద్రంలో భద్రపర్చారు. వాటిని పోలీస్ స్టేషన్ల వారిగా గుర్తించి సబంధిత వాహన యజమానులకు నోటీసులు కూడా పంపారు. తగిన ఆధారాలతో వచ్చిన యజమానులకు వాహనాలను తిరిగి అంద జేయనున్నారు. మరింత సమాచారం కోసం సెల్ నంబర్లు 8712685143, 8712685158, 8712584557 యజమానులు సంప్రదించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అవగహాన లేని ప్రభుత్వం... పట్టింపు లేని అధికారులు...!

**యాసంగిలో నీటి కొరతతో పంట నష్టం జరిగింది...!!**

**ప్రసిద్ధ గుడిచెరువు మొదటి సారి ఎండిపోయింది...!!!**

**మూడొవ దశ నుంచి నీరు తీసుకవచ్చేందుకు కృషి చేస్తా...!!!!**

**జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!!!**

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్న పేట మండలంలోని కేశిరెడ్డి పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, కొడవటూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వే రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్నలు హాజరై ప్రారంభించారు. .యాసంగిలో పండే పంట దారిదాపుగా 30శాతం వరకే చాలా తక్కువ పంట పండింది.. వానాకాలంలో చెరువులు నింపుకోకపోవడం, యాసంగిలో మోటార్లు 34 రోజులపాటు ఆపేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ఒక పద్దతి, అవగాహన లేకుండా అధికారులు కూడా పట్టించు కోకపోవడం వలనే చాలా ఇబ్బంది జరిగింది. బచ్చన్నపేటకు రావాల్సిన నీరు ఈసారి అందలేదు. ఈ మండలంలోని ప్రసిద్ధ గుడిచెరువు మొదటి సారి ఎండిపోయింది. ఇక మూడో దశ దేవాదుల ప్రాజెక్టు నుంచి 1800 క్యూసెక్కుల నీటిని అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోటార్లు ఆన్ చేయించారు. టన్నెల్ పనులు పూర్తయ్యాయి..ఇటీవలే ఒక మోటార్ ప్రారంభమైందని, నెల రోజుల్లో రెండవ మోటార్ కూడా పనిచేయనుంది..వానాకాలంలో వర్షాలు పడ్డా లేకపోయినా, ఉన్న చెరువులను నింపుకునేలా ఏర్పాట్లు చేస్తా..మూడో దశ దేవాదుల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకురావడానికి కచ్చితంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ధాన్యం నాణ్యతగా వచ్చిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటా.. ప్రస్తుతం ప్రభుత్వం సన్న ఒడ్లకే మాత్రమే బోనస్ ఇస్తున్నప్పటికీ, దొడ్ల ఓడ్లకు కూడా ఇవ్వాలని రైతుల తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్ మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, బి కృష్ణంరాజు, ఇమ్మడి జలంధర్ రెడ్డి, కాపర్తి హరిప్రసాద్, గాలి తిరుపతి, మల్లం శ్రీనివాస్ గౌడ్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కరికే కరుణాకర్, పిఎసిఎస్ సీఈవో బాలస్వామి, ఐకెపి సీసీలు సత్యనారాయణ, నరసింహులు, కందుకూరి లక్ష్మి , వివో ఏలు మల్లం శోభ, గంగం వాణి, కొనుగోలు కమిటీ సభ్యులు... ఏ. మమత, ఎన్. కవిత, బి నిర్మల, కె మహేశ్వరి హమాలీ సంఘం నాయకులు ఎం. మల్లయ్య, బి. గణేష్ , గ్రామ రైతులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జాబ్ మేళా విజయవంతానికి సమన్వయంతో పనిచేయండి

వరంగల్, అక్షిత బ్యూరో:

జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అభిప్రాయపడ్డారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయి లో పర్యటించి జాబ్ మేళా ను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారు లు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందని ఇందుకోసం ఫైర్ సేఫ్టీ కి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూము తో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని, బ్యాంక్ లింకేజీ రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐ సి డి ఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాళ్లను



అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించేవారికి, వాలంటీర్లకు, జాబ్ మేళా లకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్ లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం.

### -ఇందుప్రియాల్‌లో ఆధ్యాత్మిక శోభ..

### -రథోత్సవం దారి పొడవునా మహిళల మంగళహారతులు



దుబ్బాక అక్షిత ప్రతినిధి:

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా గురువారం స్వామివారు రథంపై ఊరేగారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగారు. యువకుల కేరింతలు .నృత్యాలు బాజా బాజంత్రిల మద్యం రాములోరి రథోత్సవం ముందుకు సాగడంతో దారి పొడవున యువకులు. గ్రామస్తులు .మహిళలు మంగళ హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. సీత సమేతుడైన శ్రీరామచంద్రమూర్తి విమాన రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతకుముందు రథోత్సవం ముందు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త అన్నారెడ్డి సుభాష్ రెడ్డి దంపతులు. విజయ రాజ్యంతొ పాటు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకుని రథోత్సవాన్ని లాగారు. గ్రామ పురవీధుల్లో రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడంతో భక్తి పరవస్యం పెంపొందించింది. రథోత్సవంలో పాల్గొన్న భక్తుల కోసం అన్నారెడ్డి సుభాష్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో రథోత్సవం విజయవంతం అయ్యింది.

## ఘనంగా వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ జన్మ దిన వేడుకలు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమళ్ళ వీరేందర్ గౌడ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్ ల జన్మదిన సందర్భంగా మియాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ అద్వర్యంలో శాలువ తో సత్కరించి వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్ లకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కడుకుంట్ల రాంబాబు, పత్తి ప్రవీణ్ , నర్సింలు నాయి , ఓంకార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ ముదిరాజ్, బండారు మహేందర్ ముదిరాజ్, తిరుపతి వడ్డెరాజ్ , దినేష్ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రాంచందర్ గౌడ్, మన్నె విజయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

### – తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్.

దుబ్బాక, అక్షిత ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి హామీలను అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గురువారం రాయపోల్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు,జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందన్నారు.తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఫోటో, వీడియో,ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి,ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు మన్నే గణేష్,కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ళ నర్సింలు,ఇంద్రకరణ్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుల జన్మదిన వేడుకలు..




శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమల్ల వీరేందర్ గౌడ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్ ల పుట్టినరోజు సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీం సభ్యులు ప్రత్యేకంగా మియాపూర్‌లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి శాలువాతో వారిఇరువురిని సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ , ఓం ప్రకాష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రాంచందర్ గౌడ్, రాచమల్ల భాస్కర్ గౌడ్, మన్నె విజయ్ ముదిరాజ్ ,నరసింహ ,ప్రసాద్,భాషా,నాని,అశోక్,వినోద్, వంశీ, కృష్ణ, ప్రవీణ్, సంతోష్,గురువులు,నాగసాయి, సింహాచలం, అభిరామ్,చారి, ప్రసాద్, యువత పాల్గొన్నారు.

# వెల్లంకి ప్రజల కృతజ్ఞతలు

రామన్నపేట అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో 50 కెవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో 12వ వార్డులో తీవ్ర సమస్య ఏర్పడినది. ఈ సమస్యను గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు సమస్యను వివరించారు. వెంటనే స్పందించి చౌటుప్పల్ విద్యుత్ డిఈఈ అధికారితో, రామన్నపేట ఏడిఈ, ఏఈ అధికారితో మాట్లాడి 100 కే.వి.ఏ ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు వర్షం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు, చౌటుప్పల్ డీఈఈ అధికారికి, రామన్నపేట ఏడిఈ, ఏఈ కి, గ్రామ లైన్మెన్ కు మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు జయవీర్.

అక్షిత ,తిరుమలగిరి (సాగర్):

తిరుమలగిరి సాగర్ న్యూస్ :- మండలంలోని పైలట్ ప్రాజెక్ట్ ఎంపికైన గ్రామానికి నాయకునితండా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. పదేళ్ల %దీ=ూ% పాలనలో ఒక్క ఇంటిని కూడా నిర్మించిన పాపాన లేదని, డబుల్ బెడ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ఈ మండలాన్ని భూసమస్య పై రాష్ట్రంలోనే స్పెషల్ డ్రైవ్ క్రింద ఎంపిక భాగంగా త్వరలో గిరిజన రైతులు పట్టా సర్టిఫికెట్ అందజేస్తారనిన్నారు. విద్యుత్ కొరత కై నాయకుని తండాలో నూతన సబ్ స్టేషన్ నిర్మిస్తామని రైతులకు హామీనిచ్చారు. త్వరలో నూతన ఐకేపీ సెంటర్ ను ప్రారంభిస్తామన్నారు...

# మద్దతు ధర కల్పించడంలో పాలకులు విఫలం

## ట్రంపు సుంకాలు, దేశంలో గ్యాస్ ధరలతో ప్రజలకు మరింత కష్టాలు

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 10 అక్షిత ప్రతినిధి :

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇప్పించడంలో కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరో పించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి పం డించిన పంటలకు కనీసం మద్దతు ధర కూడా ఇప్పించలేక పోతున్నారని దీనివల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మిల్లుల వద్ద ధాన్యాన్ని అమ్ముకునేందుకు వెళ్లిన రైతులకు అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన అధికారులు పర్యవేక్షించ కోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన రైతులు అక్కడ ధాన్యాన్ని అమ్ముకోవడం లేదని మిల్లులకే ఎక్కువగా ధాన్యం అమ్ముకుంటున్నారని మిల్లుల్లో అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతులకు కనీసం మద్దతు ధర అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావొస్తుందని రెండు సీజన్లు దాటిపోయాయని కనీసం రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. వచ్చే సీజన్ నాటికైనా పాతవి కలిపి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఇంకా పదివేల కోట్ల పెండింగ్ ఉందని వెంటనే విడుదల చేసి అందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం పడిందని ఆరోపించారు. చమురు ధరలు తగ్గిన గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల విషయం గ్రామాలను మోడల్ గా ప్రకటించిన ఆ ఇండ్లు పురోగతి కావడం లేదన్నారు. ట్రంపు సుంకాలు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవన కష్టాలు మరింతగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టి సామాన్యులకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు ఏ.రవినాయక్, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, నాయకులు పాదూరి గోవర్ధనా, ఉన్న వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రామారావు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండగగా మార్చిందే కాంగ్రెస్...

## రైతుకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ..

## త్వరలో అందోలు లో ఫార్మా పిజి కాలేజీని ఏర్పాటు చేస్తున్నాం..

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

## జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి

అందోలు, అక్షిత ప్రతినిధి :

వ్యవసాయాన్ని పండుగ గా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. గురువారం జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. వ్యవసాయం ను పండగ గా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. సింగూరు లిఫ్ట్ ప్రాజెక్టు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని దీనిలో భాగంగానే రూ. 170 కోట్లతో సింగూరు కాలువలకు సీసీ లైనింగ్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. అందోల్ నియోజక వర్గం లో ఫార్మా కాలేజ్ , హాస్పిటల్ ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఫార్మా పిజి కాలేజీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ త్వరలో విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందబోతుందని, చౌటకూర్ మండలానికి పీహెచ్సీ, అంబులెన్స్, పోలీస్ స్టేషన్, కేజీబీవి, పాఠశాలను మంజూరు చేస్తామన్నారు. సింగూరును టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు.నర్సింగ్ కాలేజ్, హాస్పిటల్, ట్రామా సెంటర్, 30 పడకల హాస్పిటల్ల ఏర్పాటు ద్వారా ఆందోల్ నియోజకవర్గం లో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించాలి. అవి ఇక్కడ అమలు చేయాలన్నారు. సంగారెడ్డి జిల్లా లోని మిగిలిన నియోజక వర్గాల్లో ఆత్మ కమిటీలను త్వరలో నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ తిమ్మ రెడ్డి గారి మల్లారెడ్డి, 23 మంది సభ్యులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

